## రిజిమ్‌బ్లెన్స్



చంపకం వైద్యపట్టం పుచ్చుకున్నది. వాళ్లమ్మేమో పట్టం రాకముందునించే, ''పెళ్లీ, పెళ్లీ'' అని సంధించినట్లు ''దాని మెళ్లో పచ్చతాడు వేయించరూ'' అని జోరీగలాగా జోరుగా రొద పెట్టింది. తండ్రేమో నిమ్మకి నీరెత్తినట్టున్నాడు. చూస్తుండగానే, కాలం శరవేగంతో పరుగెత్తి, చంపకం జూనియర్ హౌస్ సర్జన్, సీనియర్ హౌస్ సర్జన్, మాస్టర్ డిగ్రీకాక మరో డిగ్రీ కూడా తెచ్చుకున్నది. యేదో ట్రయినింగని లండనూ వెళ్లి వచ్చింది. భార్య పోరువల్ల చంపకం తండ్రిలో కొంతచలనం వచ్చింది. రాళ్లు విసిరేస్తే నీళ్లలో చక్రాకారం అలలు వదిలినట్లు, బంధువుల మాటలకు ఆయన మనస్సులో ఆలోచనలు కదిలాయి.



దీన్ని యిన్ని వరిస్తున్నా వరుడు రాలేదే, బెదురుతున్నాడో, ధడుచుకుంటున్నాడో వరుడు అనుకున్నాడు. మధ్యవర్తుల ద్వారా ఖబర్, పెళ్లికొడుకు వాళ్లమ్మానాన్నా కూచోబెట్టిన కొమ్మ మీదున్నాడు. అబ్బాయి పేరేమో పెద్దదే. వాడి ఆస్తీ పెద్దదే. వాడి పేరులో యెన్ని అక్షరాలున్నాయో అన్ని లక్షలివ్వాలిట. ''అంటే అక్షరలక్షలివ్వాలి'' అని గొణుక్కున్నాడు తండ్రి. సరసానికి ''మీకు చాలా వుందిగా, లప్పతో రావాలా కోడలూ'' అన్నాడు. జవాబూ సరసమే. ''పచ్చతాడు కట్టే వరకే మా అబ్బాయి. తర్వాత భార్యాదాసుడు. అడ్డాలనాడు బిడ్డ, గడ్డాలనాడు కాదు'' అన్నారు నోరెత్తలేదు. తనగతి అలాగే అయింది. కులమింటి కోతికి వశమైనాడు క్షణం విడనాడదు సతి.

జాబ్ కోసం యెదురుచూస్తూ ప్రాక్టీసుకు శ్రీకారం చుట్టింది చంపకం. జాబూ పెళ్లిలాంటిదే. నచ్చినది రాకపోగా షరతులు, పల్లెలో, గ్రామంలో, తాలూకాలో, హెల్త్‌సెంటర్సులో, నర్సింగ్‌హోమ్స్‌లో పనిచేసిన రిపోర్టుండాలి. అదే కట్నం వరుని లాంటి జాబ్ వరిస్తుంది. దూరస్య పర్వతాకారం అన్నారు. అంటే దూరపు కొండలు నునుపు అని అర్థం. ఒక రోగి వెంట పదిమంది తోడు

వస్తారు. బంధువులైతే, అందునా తల్లివేపు వారైతే, అది రికమెండేషన్‌లాగా పనిచేస్తుంది. తండాలుగా వస్తారు. బోర్డింగ్ అండ్ లాడ్జింగ్ చూపుతుంది తల్లి. తగినన్ని బెడ్సు లేకపోతే, పరవాలేదంటూ శాంతాకారం నేల శయనం అని కొంగు పరుచుకుని నిద్రతీస్తారు రోగి వేపు వారు. ''మంచి ప్రాక్టీసే సర్టిఫికెట్లమీదే అయిదు వేలు చేతి సంచిలో కూరుతున్నదిట'' అన్నారు. దగ్గరకొచ్చి చూస్తే కొండమీద రాళ్లూ రప్పలు, పాములూ, తేళ్లూ, క్రూర జంతువులూ తిరుగుతూ కనబడేవి. రాయిమీద కాలు పడితే దొర్లిపోయేవారు. ''అప్రతిష్ఠ, అబార్షన్ చేయి'' అని ఒక అమ్మమ్మా, ''నేను ఆడపిల్లల్ని దూరంగా వుంచుతాను. వాళ్లే మీద బడి ప్రెగ్నెంటని బలవంతంగా పెళ్లాడాలని చూస్తారు. తల నెప్పి అంటూనే బంధువు. పెద్ద కళ్లు, బట్ట తలా, చిన్న వుద్యోగం, విధవ తల్లి. చిన్నమ్మకూ, పెత్తల్లి తోడు. చంపకమింకా ఫస్టియర్లో వుండగానే, మనమరాల్ని తెచ్చింది. ఆమె సంబంధాలు చూస్తుండగానే మనమరాలుకి నెల తప్పిందట. వాడెటోపోయాడుట. పెళ్లేమో స్థిరపరిచిందట మనమరాలుకి. శీనప్ప లాయరు తమ్ముడి కొడుకే బాలాజీ, శీనప్పగారి లాగే మాట్లాడాడు.

పెళ్లి కూతురు కోసం వెతుకుతూ అరడజన్ పిల్లలు గల ఆదిశేషయ్య రెండో ఆమే పోగా మూడో సంబంధం ముడిపడాలని చూస్తూ వచ్చి, ఆయన నర్సింగ్ హోం సూపరింటెండెంట్ తలనెప్పి తగ్గటం లేదని కంప్లెయింట్ చేస్తూ ''రాత్రిళ్లు రమ్మన్నారా బాబూ అని మిడ్‌వైఫ్ అడిగితే ''తిట్టి తరిమేశా. నేనలా యెవరు పడితే వారితో బెడ్ పంచుకోను'' అని తెలియజెప్పా'' అన్నాడు. మీరు అచ్చ నా వేలు విడిచిన మేనమామ రాజేంద్రలాగా ఆయన జైలు సూపరింటెండెంట్, హెల్త్ గ్రౌండ్ మీద రిజైన్ చేసి, కేసు వహాఫీ చేయించుకునేప్పటికి తల ప్రాణంతోక్కొచ్చింది. ''యేమనేవాడు'' అన్నాడమాయకంగా. పెళ్లి ఆలోచనలో వున్న ఆసామీ 'పరస్త్రీ పరాఙ్ముఖుడననీ, అపర ప్రవరాఖ్యుడనీనీ, స్త్రీలను దూరంగా వుంచుతాననీ తాగి పేలుతుండేవాడు. హార్డ్‌కోర్ నేరస్థుడు అందించిన స్త్రీకి లొంగే నేరస్థుడైనాడు'' అన్నది చంపకం.

పాతికేళ్ల బంధువు రఘు జబ్బుపడి శలవు పెట్టి వచ్చాడు తల్లి వద్దకు. ఆ తల్లేమో చంపకం తల్లికి మేనత్త కూతురు. ఒక కంచంలో తిని ఒక మంచంలో పడుకున్నారుట వదినామరదళ్లు.

థరో చెకప్ చేస్తున్నది చంపకం. ''మీ పనే బాగుంది. ఉద్యోగం చేయటం కష్టమే సుమా చంపా. లంచం బట్టకపోగానే ప్రాణం సుఖాన వుండదు. మా అధికారి ఫామిలీని దూరాన వదిలి వచ్చి ఒక్కడు వుంటూ జాబ్ చేస్తున్నాడు నన్ను పిలిచి '' ఓ గుమాస్తానో మరుడ్నో పోనీ వెలకు దొరికే దాన్నీ పట్రా. మరీ నిద్ర కరవైంది. చౌకగా పని కావాలి'' అన్నాడు. నేను ''చూడండీ! నేనలా సంధానకర్తగా పనిచేసేవాడిని గాను. నాకిలాటిపని చెప్పకండి. అంట్లుతోమమన్నా, గుడ్డలుతకమన్నా గౌరవమే'' అన్నా. పైవాడు సిగ్గులేకుండా నవ్వాడు'' అన్నాడు. చంపకం నవ్వాపుకుని ప్రిస్క్రిప్షన్ రాస్తూ అన్నది. ''మిమ్మల్ని చూస్తుంటే నా లిటిల్‌పూర్ణాలాగా కనిపిస్తున్నారు'' అన్నది. ''యెందుకనీ?'' అనడిగాడు రోగి.

''సోమచ్ రిజెంబ్లెన్స్''. వాడు గ్రేట్ స్కాలర్, రీసెర్చర్ మరియు కవిసార్వభౌమి అయిన నా గురువును కడుగుతూ ''నైతికంగా చాలా పతనం చెందాడు నీ గురువుగారు'' అన్నాడు. ''యే విధంగా?'' అనడిగా ''బ్రాకెట్ ఆడుతున్నాడు. టీనేజర్నుని పడుతున్నాడు'' అన్నాడు. అట్లా అన్నవాడు థర్డ్‌టైమ్ విడో అయిన వర్కర్‌కి నాన్‌కులం పిల్లడున్న దానికి వశమైనాడు'' అని నవ్వి ప్రిస్క్రిప్షన్ చేసింది. ఫీజులేకపోగా ప్రిస్క్రిప్షన్ జేబులో పెట్టుకెళ్లాడు రోగి.

2

క్లాస్ మేట్ మంజుల చెపితే, ''అటువేపు వూరు బాగా విస్తరించింది చంపా, మంచిరూమ్ అద్దెకివ్వాలని కొత్తగా యిల్లుకట్టినాయన, నాతో అన్నాడు. ''డాక్టరమ్మకివ్వాలని బాగా వీలుగా కట్టాను. యెవరైనా అడిగితే చెప్పు డాక్టరమ్మా. ఇటువేపుకింకా మంచి డాక్టర్ రాలేదు. ఒకాయన నర్సింగ్‌హోమ్ స్టార్ట్ చేశాడు గానీ, అంత మంచి వైద్యం అందటం లేదనుకుంటున్నారు. ప్రాఫూ తక్కువే'' అన్నాడు. నాకు జాబ్ వచ్చింది'' అన్నది. చంపకం మంజుల వెంటవెళ్లి చూసి,

బయానా యిచ్చి వచ్చింది మూడు నెలల అద్దె. తండ్రిచెవిన వేసి, ఆరూమ్‌కి ప్రాక్టీస్ మార్చింది. చంపకం సెటిలయి బిజీగా వుండి, ఆనందిస్తుండగా యెవరి కోసమెదురు చూడటం లేదో ఆ వరుడొచ్చాడు. కంప్లెయింట్ చేయలేక సతమతమౌతుంటే చంపకమే చెకప్ చేసి, వాడితత్త్వం గూడా కనిబెట్టింది. ట్రీట్‌మెంట్ మొదలైంది. నాగా పెట్టకుండా రోగం కుదుర్చుకోటానికి వచ్చాడు చంపకం క్లినిక్‌కి. ఇపుడు చంపకం అదే రూముని రెండు రూములుగా, అందమైన కర్టెన్ కట్టి మార్చింది.

సరసుడైన వరుడు గడుస్థనం చూపాడు ''రోగం కుదిరింది మేడమ్. మీరు బిల్లు యివ్వలేదు. మెడిసిన్సూ మీవే వాడారు. నేను ''నన్నే ఫీజుగా యిచ్చుకుంటాను'' అని ప్రపోజ్ చేసి, సారీ మేడమ్'' అని నాలుక్కరుచుకుని, సజెస్టు చేస్తున్నాను. నేను ఒబిడియంట్ అండ్ ఆనెస్ట్. జాబ్ విహారయాత్రలు రన్ చేయుట. టికెట్ కొనటమే యాత్రీకుల వంతు. అన్ని సదుపాయాలూ చూచుట నావంతు. కావాలంటే విదేశాలూ చూపించగలను. ఇక్కడో అసిస్టెంటు నుంచి ఆఫీసు రన్ చేయమంటా. విదేశాల్లో గూడా కనుదోయికి అన్యకాంత, విదేశీ అయినా సరే, ప్రహ్లాదునిలాగా మాతృభావము చేసి మరలువాడనే పేరు అదే మేడమ్'. పెళ్లికూతురులాగా ఓరచూపు బరపక చంపకం కన్నార్పకుండా ఆరోగ్యవంతుని చూసింది ' ఎక్సైటైనాడెందుకో'' సోమచ్ రిజెంబ్లెన్స్. నా మేనబావా యిలాగే అథాత్తుగా ఎక్సైటయేవాడు'' అనుకున్నది.

''కట్నం, లాంఛనాలూ, మర్యాదలూ, ఆనవాయితీలూ బాజా భజంత్రీలూ, అత్తవారి ఆరడులూ, ఆడబడుచు రొష్టు వుండదని బ్రాకెట్సులో చెప్తున్నారా మహాశయా'' అన్నది చంపకం.

గొట్టెలాగా తలూపాడు వరుడు.

''వెల్. యెందుకైనా మంచిది. ఆది నిష్ఠూరం మేలు. పెళ్లి గదూ టాపిక్. మా నాన్నను కన్సల్టు చేయండి. పెద్దవాడూ, అనుభవశాలీ అప్పుడే ఓ అల్లుని ముప్పుతిప్పలు పెట్టి మూడు చెరువులనీళ్లు తాగించాడు. మీరేమో మీ అంకుల్

పోలిక అలాగే ఉన్నాదిలాగా'' అన్నది చంపకం.

''వమా అంకుల్ మీకు తెలుసా. నాకు తెలియదే'' అన్నాడు. అమాయకునిలాగా అర్థంగానట్టు చూచాడు వరుడు.

''అమాయకత్త్వం అభినయం పట్టటం గూడా ఆయన పోలికే కాలం గడుస్తుండగా యెంత గడుగ్గాయో తెలిసిపోయి, పార్టనర్ లైఫ్ తారుమారైంది'' అన్నది నవ్వుతూనే.

''పూర్మి. మీ ఆర్డర్. టైమ్ వేస్టు అవుతున్నది. టైమ్ విలువైనది. యేజ్ బారౌతుందేమో ఆలస్యం చేస్తే. పండాకాయా ఫోన్ చేస్తా. బై.బై. చంపా మేడమ్'' అని కారెక్కి చక్రంబట్టి తోలుకెళ్లాడు వరుడు. అటే చూసింది చంపకం. పేషంట్సు నిలబడి వుండటం గమనించి, ''సారీ, అలా కుర్చీల్లో కూచోండి. ఒక్కొక్కరే వచ్చి కంప్లెయింట్ చెప్పండి'' అని శ్రద్ధాళువైంది చంపకం. కర్రసాయంతో వచ్చి, కర్ర సాయంతోనే కూచుని వృద్ధురాలు, ''మీ మనస్సు డ్రైవరు వెంట పరుగెత్తింది డాక్టరమ్మ'' అన్నది. ''సంబాళించుకున్నాక మేము కనిపించాము. నా పెద్ద మనమరాలు పోలికమీది. ఇదే పరాకు దానికి. సంబాళించుకున్నాకే నేను కనబడేదాన్ని''.

చంపకం నిదానంగా పరీక్షిస్తూ రోగుల తృప్తికోసం, స్టెతస్కోపూ, థర్మామీటరూ, బి.పి. చూసే యంత్రం వాడాక. నాడీ నాలుకా చూసి బల్ల మీద పడుకోమని పొట్ట నొక్కి చూసి, చేతివేళ్లుంచి, వీపుమీద వేళ్లతో కొట్టి చూసి లేవమన్నది.

కుర్చీలో కూచుని చేయి టవల్తో తుడుచుకున్నది. అసిస్టెంటు దూదితో స్పిరిట్తో తుడిచాక, ఇంజెక్షనిచ్చింది.

''సీరియస్సేమీ లేదమ్మా. ది బికాంప్లెక్సు. అదే టానిక్కులాంటుంది. అది వాడాలి. తేమలోకి రాకుండా చెప్పులేసుకుని, యింట్లోనే తిరుగుతూ పని చేసుకోవాలి. జలుబు తగ్గుతుంది'' అన్నది. రెండవ ఆమెతో, ''టీచింగ్, క్లాసెస్ తీసుకోటం తగ్గించి నల్లబల్లమీద చూపండి. నోట్డౌన్ చేసుకోమనండి

స్టూడెంట్సుని. ఫ్రిజ్‌లోనివి ఐస్‌వాటర్ ఆపేయండి. గొంతునెప్పి తగ్గిపోతుంది త్వరగా'' ప్రిస్క్రిప్షన్ అందించి, ఫీజు చేతి సంచీలో పెట్టింది. ఆయా అసిస్టెంటు వెళ్లిపోయింది.

వృద్ధురాలి వంక చూసింది చంపకం.

''నాకు మనోవ్యాధి తప్పితే మరే వ్యాధీలేదు డాక్టరమ్మా''

''అయినా సిమ్‌టమ్స్ వినాలి ఆంటీ'' అన్నది చంపకం.

''మనమరాలికి మాచ్ కుదరటం లేదే, వయస్సు మీరుతున్నది. కాన్పులు కష్టం కావచ్చు, లేదా నిస్సంతు కావచ్చు'' అని వ్యథ.

చంపకం నవ్వుమొహంతో, ''మీరు నా పెద్దమ్మమ్మను గుర్తు జేస్తున్నారు. ఆమెకు తన జబ్బేమిటో తెలుసు. మందులు ఇంజెక్షన్లు కొని సంచీలో పెట్టుకుని, అందర్నీ చూసి వస్తూ, డాక్టరందితే, ఇంజెక్షను తీసుకుని, ఫీజు యిచ్చేది. వ్యవహారాలు చూచేది. మంచి బంధువు. మాచ్ చూడమంటున్నారా? యిలా వచ్చి బెడ్ మీద పడుకోండి. రక్తపోటు చూడాలి. బహుశా నచ్చిన మాచ్‌కి డబ్బు చెల్లించాలేమో ఆంటీ'' అని సాయపడింది.

''నా తల్లి నాకిచ్చిన రెండెకరాలూ, నా మోటు నగలూ, నా మనమరాలికే చెందుతాయని వీలునామా వ్రాయించాను''.

టెస్టు ముగిసింది. లేవదీసి కుర్చీలో కూచోబెట్టి, ''వాటికి విలువకట్టి లకారంలో చెపితే చెవులకింపుగా ఆకర్షవంతంగా వినబడి మీకు నచ్చిన సంబంధం స్థిరపడుతుంది. నేనూ చూస్తా ఫోన్ చేస్తా పదిరోజుల లోపలే స్థిరపడుతుంది మాచ్'' అని చెపుతూ ప్రిస్క్రిప్షన్ వ్రాసి అందించింది.

''రండి ఆంటీ. నే దింపుతా. బాగా తల అదురుతున్నది. బి.పి. తగ్గాలి. ఒంటరిగా వెళ్లగూడదు'' అన్నది.

వాచ్‌మన్ షట్టర్సు మూసి తాళం వేశాడు.

ఫోన్ కాల్ అందగానే కారొచ్చి ఆగింది'' అమ్మగారు తెలుసు. వారిల్లు తెలుసు'' అన్నాడు డ్రైవర్.

3

''మనకు యెనిమిది రకాల వివాహాలున్నాయి. మనదే రకం?'' అనడిగాడు ప్రహ్లాద్.

''అరేంజ్‌డ్‌కం లవ్‌మారేజ్'' అని నవ్వింది చంపకం.

''సోమచ్ రిజెమ్‌బ్లెన్స్. నా మేనగోడలులాగా హ్యూమరస్‌గా జవాబిస్తావు''.

''మీరు అంతే నా మేనమామలా ఓ ఆంగ్లపదం ఓ తెలుగుపదం వేస్తూ మాట్లాడుతారు. పూర్తిగా తెలుగూ వాడడు. పోనీ పూర్తిగా ఆంగ్లమూ వాడడు. రిజెంబ్లెన్స్ కనబడగానే వినోదమూ కలుగుతుంది ఆశ్చర్యమూ కలుగుతుంది. అత్త చెల్లెలు అంతా వాళ్ల పింతల్లి పోలిక, పిస్టల్‌లా చెయ్యిపెట్టి పొడుస్తూ మాట్లాడటం, దశదిశలా ఆ చేతిని తిప్పుతూ మాట్లాడటం, సంజ్ఞ లెక్కువ, ముక్కు పుడక దిద్దులూ పెట్టారు అనటానికి ఇవీ యివీ అని చూపుతుంది. అసలు మాటలు వినే వారింటిపేరూ వూరుపేరు చెప్పచ్చు'' అని నవ్వుతూ '' ఇటీవల అని కొందరు, యెగతాళి గాదూ అని కొందరూ, సంకనాకనా అని మరికొందరూ గుంజకట్టద్దూ అని వేరేకొందరూ, మరేం ప్రమాదకరమైన వాళ్లంకాదే అమ్మాయ్, అని పడికట్టు రాళ్లలాంటివి వాడతారు. ఓ హైస్కూల్ డ్రాయింగ్ మాస్టర్లు పిల్లలకు చిత్రలేఖనం నేర్పేవాడు, వాళ్లు చిత్రించినవి చూసి జీవకళ లేదురా అనేవాడు. ఆ మేష్టరు పేరు జీవకళ అని పెట్టారు పిల్లలు'' అని నవ్వుతున్నది. ''మేడమ్ నే చెప్పేది చెవిన వేసుకోరూ? ఆపకుండా వాగటం గూడా రిజెంబ్లెన్సే. మనం అమెరికా వెళ్తున్నది. మీ ప్రాక్టీస్ చూసేందుకు'' అంటున్నాడు బుర్రలో వేలుదూర్చి గోక్కుంటూ'' వున్నది మహాశయా నా ఫ్రెండుకింకా జాబ్ రాలేదుట. ప్రాక్టీసు యెక్కడ పెట్టాలీ, ఖర్చులన్నీ కలిసిరావాలి అని చూస్తున్నది''.

''దటీజ్‌గుడ్ ఒకటి సెటిలయింది''.

'' ఎక్స్‌పెన్సివ్. ఖర్చులెవరివి? నేనింకా లక్షలార్జించటం లేదు డియర్.

ఖర్చులు పోను నా తిండికి బట్టకూ సరిపోతుంది రాబడి. బ్రెయిన్ స్పెషలిస్టుని కన్సల్ట్ చేయలేమో'' అన్నది ఆవలిస్తూ.

''అక్కర్లేదు. బాగానేవున్నా చంపా''.

''పోనీ సైకియాట్రిస్టునుగానీ, సైకో ఎనలిస్ట్నుగానీ చూతామా?''

''వాడూ అక్కర్లేదు. జోగుతూ వింటున్నావు. నా కజినున్నాడు. చికాగో నగరంలో వాడు వెళ్లి పాతికేళ్లపైనే అయింది. సిటిజన్‌షిప్ వచ్చిందని ఫోన్ చేశాడు. ఇమ్మిగ్రెంట్, సర్టిఫికేటూ వున్నది కజినుకి. పవర్లోనే వున్నాడు. వాళ్లావిడ నర్సరీ స్కూల్ నడుపుతున్నది. వాడి చెల్లెలు బేబీసిట్టర్‌గా సంపాదిస్తున్నది. మనం బంధువులను చూసేందుకు, దేశం చూసేందుకు వెళ్తున్నాము. మూడు నెలలు లోపున తిరిగి వస్తే వాళ్లప్లేన్‌లోనే దింపుతారు. వాడి బావమరిది బాంక్‌లో జాబ్ తెచ్చుకున్నాడు. మేనగోడలు బోటిక్ ఓనరైంది. మనం ఎక్స్‌టెన్షన్ తెచ్చుకోగలిగితే నీకాదేశంలో జాబ్ కొట్టే అవకాశం రావచ్చు''.

''యేదో పరీక్షరాయులనరూ? నాలుగొందల ప్రశ్నలు. డిక్టాఫోన్ అలవాటులేదే'' అన్నది నిద్రలోనే.

''కొసాకూ వినవు. వాడి కజినిక్కడ కేసులో యిరుక్కున్నాడు. స్కాంలో యిరుక్కున్నాడు. వాడిని విడిపించాలి. తప్పదు. నేను నీకు దమ్మిడీ ఖర్చు కాకుండా చూస్తాను అని ఫోన్ చేశాడు. ఇంకానేమో విదేశాలు చూపుతానంటివే ప్రహ్లాద్. చూసొద్దాంరా. అందరం కలిసి నీ ఖర్చులు భరిస్తామని ఫ్రెండ్సూ అడుగుతున్నారు'' అన్నాడు తాను ఆవలిస్తూ.

'' ఆశ బాగానే వున్నదిగానీ, జననీ జన్మభూమిశ్చ స్వర్గాదపి గరీయసీ. నాకిక్కడే యిష్టం. గంగ అంటేనే భక్తి. ఎలక్ట్రిక్ క్రిమెటోరియం అంటేనే ఒళ్లు జలదరిస్తుంది''.

'' ఓ.కె. చంపా. నీవెక్కడుంటే నేనక్కడే. నేనక్కడే వుండిపోను. తతంగం, కాగితాలు వచ్చేస్తున్నాయి. యాత్రీకులు రెడీ'' చంపకం నిద్రాదేవి ఒడిలో వున్నది.

## 4

చికాగో నగరంలో స్థిరపడిన బంధువు సహచరిని పేరు శాంతి. స్టడీ చేస్తే శాంతి ఫార్మాలిటీస్ పాటిస్తుందని తేలింది. బాంధవుడేమో సోషలైట్. దేనికీ నొచ్చుకోడు గానీ భార్యకి వంతపాడుతాడు. నయాగరా,మ్యూజియమ్స్ టూరిస్ట్ ప్లేసెస్ చూపాడు. కెనడాగూడా చూసిరమ్మని అరేంజ్ చేశాడు. సఫారీ, నయాగరా ఫాల్సు పొద్దాకి వెలిగాకా, పడవ నదిలో వెళ్లటం, డాల్ఫిన్‌తో ఫీట్సు ఆటలు వంటివి చూసి వచ్చారు. మళ్లా స్టేట్స్‌కి వచ్చాక, ఖనిజాలు నవరత్నాలు వుంచిన మ్యూజియమ్సూ, మొదటి యింగ్లీషు వారు స్థిరపడిన గ్రామం, వున్ని నేత, ప్రింటింగ్ ప్రెస్, బకెట్లతో నీళ్లు తోడి పొలాలకు నీరు వదిలే యంత్రం, ఆనాటి వీధి దీపం లాంతరు, బ్రూమ్ లాయరు, వైద్యుడు, వంటి వింతలు చూపాడు. రాస్తా మీద వెళ్తే పన్ను చెల్లించాలి. మెషీన్ సాయంతో త్వరగా రాస్తా ముగించారు. కూలీలతో అయితే చాలా కాలం పట్టేది. ఒక మెషీన్ పదిమంది పెట్టు. ''నా మిసెస్‌ని గురించి మీ అభిప్రాయమేమిటి సిస్టరిన్లా?'' అనడిగాడు.

''గుజరాతీ, ఏమనుకోకపోతే పేరనాయిడ్. వదిననుగాదు మన్నించండి. మిమ్మల్ని తన దాసుని చేశాననుకుంటున్నదిగానీ, అది అసాధ్యం తన బాట ముళ్ల బాట అవుతుంది. తనకు వెరుస్తున్నారనుకోటం ఇల్యూజన్. కల్చరు చూపుతున్నాడనుకోటం లేదు. సారీ హర్ట్ చేశానా?''.

''నాటెటాల్. నన్ను గురించీ చెప్పేశారే. థాట్ రీడింగ్ వచ్చేమో'' అన్నాడు డ్రైవ్ చేస్తున్నాడు. చలిగాలి చెవులలో దూరకుండా తలకు గుడ్డ చుట్టి కొసలు వెనక్కివాలేట్టు వదిలితే మేకప్ చేసినట్టున్నాడు. ''థాంక్యూ, అయిపోయిందీ?'' అని నవ్వుతూ చూస్తే చంపకం, సోమచ్ రిజెంబ్లెన్స్, బూతులు, రంకులు, అశ్లీల పదాలు లైక్ చేస్తుంది. రోమాన్స్ అని టాపిక్ యెత్తటమైతే యెత్తుతుంది గానీ అదేమిటో తెలియదని అర్థమైంది. డబ్బూ అధికారమే ఆనందమిస్తాయి స్టేటస్ యిస్తాయి. రోమాన్సివ్వదు. దాని అడుగునా ధనదాహము వంచనా వుంటాయి. అంటే తిరిగి కామేంట్ చేయలేక తలూపిందంతే'' అన్నది చంపకం.

''సోమచ్ రిజెంబ్లన్సు యెవరితో చెప్పలేదు సిస్టరిన్లా'' అంత భద్రంగా డ్రైవ్ చేస్తూ, మలుపులు తిప్పుతూ రూల్సు పాటిస్తూ గూడా అటెంటివ్‌గా అనుకున్నది చంపకం.

''నా మేనబావలాగే బొమ్మలకు చిత్రాలకు మర్మావయవాలు కంటబడగానే ఎక్సైటై పోయి చూపుతుంది. పౌరాణిక చిత్రాలూ బొమ్మలు చూసినా అంతే. మీరు ఫ్రెండ్సుతో వెనకవున్నారు. మేము ముందుకు వెళ్లాము. అపుడు తల్లిని ఆపకుండా తలుచుకోటం, ఆమె గొప్పతనం వివర్ణించటం గూడా పోలిక కొట్టొచ్చినట్టు కనపడింది. కదిలిపోతూ నవ్వటం, గూళ్లెగరేయటం గూడా పోలికలు చెప్పక చెప్పాయి. అంత రిజెంబ్లెన్సు చూడగానే నాకాశ్చర్యం కలుగుతుంది. సముద్రపు నీరూ, అడవిలో పెరిగిన పెద్ద వుసిరిక ఒకే రుచి ఉప్పు చేదూ కలిసిన రుచి. ఎక్కడి యిండియా, యెక్కడి ఫిరంగిపురం అక్కడ పుట్టి పెరిగిన మనిషికీ మామిసెస్‌కీ యింత దగ్గర రిజెంబ్లెన్స్!''

కారాపి, ''రండి. గాస్ పట్టించాలి. తిని తాగి వెళ్దాం. ఇక్కడిదొకహోయి. కాంటీనూ బంకూ ఒకే చోట వుంటాయి. ఈ దాపులనే యింకా చూడదగినవి వున్నాయి. అక్కడా సౌకర్యాలుంటాయి. వీలుంటే తిమింగిలాలు సముద్రంలో ఎగరటం దూకటం గూడా చూసి, రైలు వింతలూ యింకా రెండు మ్యూజియమ్స్ చూసి పోదాం'' అన్నాడు. ''అలుపు యెరగడాయేం? మైళ్లకు మైళ్లు డ్రైవ్ చేస్తున్నాడుల్లాసంగా'' అనుకున్నది చంపా.

ఆ రాత్రి నిద్రవేళ ఏకాంతం దొరకగానే ప్రహ్లాద్, ''మనం రోమ్ ఫ్లారెన్సు, మిలన్ చూడబోతున్నాం. మళ్లామళ్లా రాము గదా'' అన్నాడు. ''మా నాన్న పోలికా మనస్తత్త్వం వున్న హబ్బీలో ఒకటే హడావుడి నిద్రలేచింది మొదలుకొని, ప్రోగ్రాములు వేయటం, పెళ్లీడు రాకముందే సంబంధాలు చూడాలనటం, పెద్దన్నను స్టీలు ప్లాంటులో యిరికించాడు. పెద్ద బావను బిహెచ్‌పివిలోకి తోలాడు అనుకున్నది చంపకం.

3

రోమనులు నిర్మించిన చిన్న పిరమిడ్ చూసి, విజయస్తంభం చూసి, జిప్సీల వద్ద తావళాం బ్రేస్‌లెట్స్ కొనుక్కొని, మ్యూజియంలో డమ్మీలు, మేరీ మాత పట్టాభిషేక పెయింటింగ్, మత గురువులు కీటు హెవెన్ అనే అర్థమొచ్చే తాళం చెవి తోటి మతగురువుల కందిస్తున్న చిత్రం, యితర వర్ణ చిత్రాలూ, కొన్ని తలెత్తి చూడాలి. లాస్ట్ సప్పర్, రోమనుల రాక, డేవిడ్ పాలరాతి విగ్రహం, మైకలేంజ్‌లో పెయింటింగ్స్, క్లాసికల్ విగ్రహాలు పాలరాతివి, మల్లయుద్ధం, లియోనార్డో డావిన్సీ పెయింటింగ్ చూస్తూ వెళ్లారు వర్క్‌షాపుకి. ఏంజెలో నగర నిర్మాణం చేస్తుండగా స్కెచెస్, అయిదంతస్తుల వలయాకార మెట్ల భవనం. మృగాలతో పోరాడే ఎరీనా కూలిపోతే పూర్వరూపం తెప్పిస్తున్నారు. ఫొటోలు బొమ్మలు పుస్తకాలు కొన్నారు.

'' ఆ డబ్బు రోమన్ కాథలిక్ చర్చికి చెందుతుంది. అందుకని అంత వెల'' అని చెప్పింది గైడ్. ద్రవ్యమారకం చేసి లీరాలు సంచీలో పెట్టుకున్నారు. అంతస్తుల కట్టడం చూస్తుండగా చంపకం తలకు మఫ్లర్ లాగా కట్టుకున్న రుమాలా పడిపోయింది. చంపకం చూచుకోలేదు. తలవంచి చివరి అంతస్తునించి కిందికి చూస్తున్నది.

''మేడమ్! అలా చూడరాదు. కళ్లు గిర్రున తిరిగి పడిపోతారు. ఇలా రండి గోడకానుకోవాలి. మీ రుమాలా కిందబడిందిదిగో అంటూ అందించాడు అపరిచిత వ్యక్తి. దూరంగా పోయి నిలబడ్డాడు చేతులుకట్టుకుని. కన్నార్పకుండా చూసింది చంపకం.

''నేను తెలుసా? నన్నిదివరకు చూశారా లేక మీ బంధువుని పోలివున్నానా అలా చూస్తున్నారు'' అన్నాడింగ్లీషులో యాస తెలుస్తున్నది. తెప్పరిల్లి ''థాంక్యూ'' అన్నది. ''అవును సోమచ్ రిజెంబ్లెన్సు. స్వభావం, మెంటాలిటీ ఆపేక్ష వెల్లడించటం. కన్సిడరేషన్'' అంటున్నది. అతను రోమనే. ఇంగ్లీష్ నేర్చుకున్నాడు. గైడ్‌గా పనిచేస్తున్నాడు.

చంపకం బంధువు. బావ అవుతాడు రామగోపాల కృష్ణ. పెళ్లినాటికి సరీగ్గా ఇతనిలాగే వున్నాడు. అదే రంగు పొడుగు. భూస్వామి అంతే. పిన్ని కూతుర్నిచ్చారతనికి. గేలిచేస్తున్నారని పౌరుషపడి ట్యూషన్లు పెట్టుకుని, పరీక్షలు వ్రాసి పాసై గ్రాడ్యుయేట్ అనిపించుకున్నాడు. కాని స్వంత వ్యవసాయమే యిష్టం. జాబ్ యిష్టం లేదు. ధాన్యం వ్యాపారం, మిల్లు నడపటం నేర్చాడు. అక్క ఇందిర, చంపకం పిన్ని కూతురు బియెబియిడి. ఆ వూళ్లోనే ఆడపిల్లల బడికి హెడ్ మిస్ట్రెస్ అయింది హైస్కూలే.

నవ్వటం, మూతి చివరల కదలికలు అంతా అదే పోలిక విచిత్రం యెక్కడి గ్రామ పెద్ద యెక్కడి రోమన్ సిటిజన్.

''బంధువులాగే వున్నారు. దేశాలు మతాలు, ప్రదేశాలు వేరైనా దూరప్రాంతీయులైనా, నమ్మకాలు వేరైనా, అదే పోలికా స్వభావంలోనూ యెలా వస్తుందీ అని ఆశ్చర్యం. మా పురాణగాథల్లో తండ్రి ఆకాశమంత పొడవు అని వున్నది. అది నిజమే అని అర్థమైంది మనం రిలెటివ్సే'' అంటూ వెనక్కి తిరగగానే భర్త తక్కిన ఫ్రెండ్సుతో మెట్లెక్కి వస్తూ కనిపించాడు.

కాఫీ ఫలహారం, పాలూ, టీ బ్రెడ్ బన్ యేదందితే అది కానిచ్చి టూరిస్ట్ బస్‌లో ఫ్లారెన్సు వెళ్లారు. దోవలో అందితే బస్ ఆపగానే తినగలిగినవీ, తాగగలిగినవీ కొనిచ్చారు. బజారు దాటుతూ కొట్లు చూస్తూ వెళ్లి, ప్రతిధ్వనించే చర్చీ, పీసా టవర్ ఒరిగినదీ తక్కిన చర్చిలూ చూడదగినవీ చూశారు, కీ రింగ్స్ అందమైన చిన్న చిన్న వస్తువులూ కొన్నారు. విక్టోరియా అనే గైడ్ కొనటంలో సాయపడింది. పేపర్ వెయిట్ అందమైనదీ. స్టడ్స్ నెక్‌లెస్, ఇయర్ రింగ్స్. విక్టోరియా అందర్నీ తోలుకెళ్తూ '' ఇక్కడ భోజనం దొరకదు పోవాలి. ఫ్లారెన్సులో మంచి రెస్టారెంట్ చూపుతా. రావాలి. రావాలి. టైం చాలదు. పోవాలి. పోవాలి'' అని బస్‌వేపు నెట్టుకెళ్లింది. దోవ పొడుగునా చంపకాన్ని ముద్దు చేస్తూ, ''మీరు నా నీస్‌లాగా వున్నారు'' అనగానే చంపకం విక్టోరియాను గభీమని కౌగలించుకుని ముద్దులు పెట్టి, ''నేనూ అదే అనబోతున్నా మేడమ్. మీరు నా

అంటీ పోలిక. ఇంత దూరానికి ఆ పోలిక ఆరంగు, ప్రేమా ఆదరణ యెలా వచ్చాయా అని ఆశ్చర్యం'' అన్నది.

బస్‌లో అందరూ స్థిరపడగానే గైడ్ లెక్క చూసుకున్నది. బస్ స్టార్టయ్యింది.

'' ఎక్సైటైనావెందుకు చంపా? మొహం వెలిగిపోతూ యెర్రబడింది'' అన్నాడు ప్రహ్లాద్.

''దైవమన్ని జీవులలోనూ వున్నాడనీ, పరమాత్మ ప్రాణులను చుట్టి వస్తాడని అర్ధమై ప్రేమే దైవమని అర్ధమై ఎక్సైటైనాను'' అన్నది చంపకం మొహం రుమాలుతో అద్దుకున్నది.

''మనం యెయిర్‌పోర్ట్సు, ప్లేన్సూ మారుతూ మనదేశం పోతున్నాం యెట్లా యెంజాయ్ చేశావు యెయిర్ ట్రావెల్'' అనడిగాడు.

''మన దేశీయులనే మనవారినే, పరిచితులనే చూస్తున్నట్టు అనుభూతి కలిగింది. అవే పోలికలు, మనస్తత్త్వాలు చూసి వింత కలిగింది'' అన్నది చంపకం.

ఇండియాలో వున్నట్టే వున్నదండి, విదేశాలు చూస్తున్నట్టు లేదు అన్నీ చూడ వచ్చి స్వతంత్రంగా కొత్తపెన్ను, వ్యూమాస్టరూ తీసికెళ్లి, వాళ్లనీ చూశాను. బంధువులింటికి, కూతురింటికీ వచ్చి నజరైన చిన్న చిన్న వస్తువులు మూటగట్టుకెళ్లే వారినీ చూశా. టియే గుంజేవారు, ఇతర కాపరాల్లో లొసుగులు చూసీ, తెలివిలేని వారిని హేళన చేసేవారు కనిపించారు. సోమచ్ రిజెంబ్లెన్స్, అనిమల్ అనే చిత్రమిదే చెప్పింది. ఆడపిల్లలకి పెళ్లిళ్ల కావటం లేదని తల్లి దిగులుపడుతుంటే, సంబంధాలు చెప్పటానికి వచ్చినట్టు వచ్చి చిన్న చిన్న వస్తువులు తన చేతిసంచీలో వేసుకెళ్తుండా వృద్ధురాలు. మన సమాజంలో అలాంటి వారున్నారు. చూస్తూనే వున్నాము. సోమచ్ రిజెంబ్లెన్సు''.